# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 29 జూన్ 2025






## 80 శాతం రాయితీతో కిసాన్ డ్రోన్లు

### - రైతులకు ఉచితంగా మినీ కిట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

పెండ్లిమర్రి, జూన్ 28, ప్రభాతవార్త:

వల్లూరు మండలం దిగువపల్లెలో శనివారం రైతు సేవా కేంద్రం ద్వారా 80 శాతం సబ్సిడీతో కిసాన్ డ్రోన్లు పంపిణీ కార్యక్రమాన్ని కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి ప్రారంభించారు. అలాగే ఆయన రైతులకు మినుములు, రాగులు, జొన్నలు మినీ కిట్లు అందజేశారు. గొర్రులు, సేద్యపు యంత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ జేడీ చంద్ర నాయక్, అగ్రికల్చర్ ఏడీఈ నరసింహారెడ్డి, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యుత్ బిల్లుల చెల్లింపులకి సిబ్బంది

# నేడు అందుబాటులో ఉంటారు

ఖాజీపేట, జూన్ 28, ప్రభాతవార్త:

మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలోని ఖాజీపేట మండల విద్యుత్ వినియో గదారులు బిల్లులు చెల్లించేందుకు ఆదివారం సైతం విద్యుత్ సిబ్బంది అందుబా టులో ఉంటారని ఏడీఈ శ్రీకాంత్ తెలిపారు. శనివారం నాడు ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఖాజీపేట మండలంలోని విద్యుత్ వినియోగదారులు తమ సర్వీసు మీద ఉన్న బకాయిలు చెల్లించటానికి ఆదివారం రోజు కూడ సాధారణ రోజుల మాదిరిగా విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రములు ఉదయం 8గంటల నుం డి సాయంత్రం 5గంటల వరకు తెరిచి ఉంచబడతాయన్నారు. గ్రామీణ ప్రాం తాలలో కూడ విద్యుత్ సిబ్బంది ఈ ఆదివారం రోజు విద్యుత్ బిల్లుల వసూలు ప్రక్రియలో పాల్గొంటారన్నారు. కనుక ప్రజలు గమనించి తమ సర్వీసు మీద ఉన్న బకాయిలు చెల్లించి విద్యుత్ సంస్థకి సహకరించాలని కోరారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ కాలనీలలో ఉంటూ బకాయిలు ఉన్న వారు ఎటువంటి ఆలస్యం లేకుండా బిల్లులు చెల్లించి అపరాధ రుసుము నుండి ఉపశమనం పొందాలని కోరారు.

## కానరాని తొలకరి జల్లులు...

# రైతుల్లో నిరాశ..!



- ఆయకట్టులో ఖరీఫ్ పంట పండేనా?
- ఖరీఫ్ పై అన్నమయ్య రైతన్న ఆశలు..!
- వర్షాధారంపైనే ఆధారపడ్డ అన్నమయ్య జిల్లా
- చెరువులు.. కుంటల్లో అడుక్కు చేరుకుంటున్న సాగునీరు
- భూగర్భజలాలు తగ్గిపోతూ.. రైతుల్లో ఆందోళన

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)

అన్నమయ్య జిల్లాలో ప్రధానమైన చెయ్యేరు నది 3 ఉప నదుల నీటితో బాలరాజుపల్లె లోయలో ప్రవ హిస్తుంది. గుండ్లమడ దగ్గర పెన్నేరులో కలిసే చెయ్యేరు నది ఆధారంగానే వరదల్లో కొట్టుకుపోయిన అన్న మయ్య, ఫించా ప్రాజెక్టుల నిర్మాణం జరిగింది. పూర్తిగా వర్షాధారంపై ఆధారపడ్డ అన్నమయ్య జిల్లా ఆయ కట్టు రైతాంతానికి అంతో ఇంతో ఆదుకుంటూ వచ్చిన ఈ ప్రాజెక్టులు పునరుద్ధరణ జరగకపోవడం ఇక్కడి రైతాంగం దురదృష్టంగా చెప్పవచ్చు. నల్లనేలలు, ఎర్రనేలలు కలిగిన 30 మండలాలతో 501 గ్రామ పంచాయితీలు కలిగిన అన్నమయ్య జిల్లాలో తొలకరి జల్లులు కానరాకపోవడంతో రైతాంగంలో ముఖ్యంగా ఆయకట్టు రైతుల్లో నిరాశ నిస్పృహలు నెలకొన్నాయి. సరైన వర్షాలు పడకుంటే భూగర్భ జలాలు తగ్గిపోయి బావులు, బోర్ల క్రింద రైతాంగంకు కూడా ఇబ్బందులు తప్పవు. జిల్లా సగటు వార్షిక వర్షపాతం 743.7 మి.మీ. ఖరీఫ్ కాలంగా భావించే నైరుతి రుతుపవనాల వర్షాకాలాన్ని ఇక్కడ జూన్ నుండి సెప్టెం బర్ వరకు లెక్కిస్తారు. ఆ తరువాత రబీ కాలంగా పరిగణిస్తారు. గత ఏడాది కూడా పూర్తిస్థాయిలో ఆయ కట్టు రైతాంగం ఖరీఫ్ పంట పండించుకోలేకపోయారు. ఆయకట్టు రైతాంగం ఈ ఏడాది అయినా సకా లంలో వర్షాలు పడితే ఖరీఫ్ పంటకు అవసరమైన సాగునీరు అందుకోగలుగుతామని గంపెడాశతో ఉన్నారు. వీరి ఆశలకు అనుగుణంగా జూన్ మాసంలో నైరుతి రుతుపవనాలు వచ్చి వాతావరణం వేసవి వడగాల్పుల నుండి చల్లబరిచేలా తొలకరి జల్లులు కురిసినా ప్రస్తుతం అవి నిలిచిపోవడంతో వీరిలో ఆం దోళన కలిగిస్తుంది. ఈ ఖరీఫ్‌కు అవసరమైన వర్షాలు కురుస్తాయా లేదా అన్న ఆందోళన వీరిని పట్టి పీడి స్తుంది. ఈ ఏడాది సరైన వర్షాలు పడకుంటే ఇక్కడి ఆయకట్టు రైతుల పరిస్థితి దారుణంగా మారుతుం దన్నడంలో సందేహం లేదు.. ఈ జిల్లాలో వరి, వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు, ప్రత్తి, తమలపాకులు ప్రము ఖ వ్యవసాయ ఉత్పత్తులుగా, మామిడి, బొప్పాయి, ఆరటి, నిమ్మ, బత్తాయి పంటలు ప్రముఖ ఉద్యాన వన పంటలుగా పండిస్తుండడం జరుగుతుంది. కాగా తొలకరి జల్లులతో చెరువులు, కుంటలు, మడుగు లకు సాగునీరు రాలేదు. ప్రస్తుతం జిల్లాలో చాలావరకు ఆయకట్టు భూములు బోసిపోయాయి. బావుల క్రింద కొద్దో గొప్పో పచ్చదనం కనిపిస్తుంది. ఆక్కడ కూడా పంటల దిగుబడి అంతంత మాత్రమే. చెరు వులు కుంటల్లో సాగునీరు అడుక్కు చేరుకుంటున్నాయి. ఈ సాగునీరు ఏ మాత్రం పంటల సాగుకు ఉప యోగపడదు. జిల్లాలో 20కి పైగా చెరువులు, 30కి పైగా కుంటలు, మడుగులు, సాగునీరు తక్కువై కళ తప్పాయి. రాజంపేట నియోజకవర్గంలో అతి పెద్ద చెరువు పోలి చెరువు క్రింద 2వేల ఎకరాల ఆయకట్టు ఉంది. అయితే ఈ చెరువులో కూడా సాగునీరు అడుగంటాయి. గత పది సంవత్సరాల్లో మూడు నాలుగు సంవత్సరాలు మాత్రమే భారీ వర్షాలు పడి పంటలు పండించుకునేందుకు సరిపడే నీరు వచ్చాయి. గత సంవత్సరాన్ని మినహాయిస్తే కొన్నిమార్లు చాలా చెరువుల్లో నీరు వచ్చి నిండినా ఆరు నెలలకు మించి నీరు నిల్వ ఉందని పరిస్థితిలున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇందుకు కారణం చెరువులకు శాశ్విత మరమత్తులు లేకపోవడమేనని రైతులు అంటున్నారు. దీనికి తోడు వర్షపాతం తక్కువ కావడంతో ఇక ఇక్కడి పరిస్థితి ఊహించుకోవచ్చు. ఇకపోతే భూగర్భజలాలు తగ్గిపోతూ బావులు, బోర్ల క్రింద సాగు చేస్తున్న రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. దీనికితోడు ప్రకృతి వైపరీత్యాలు రైతాంతాన్ని దిక్కుతోచని స్థితికి చేరుస్తున్నాయి. ఈ పరిస్థితులను శాశ్వితంగా దూరం చేసి రైతును ఆదుకునేవారు కానరావడం లేదు. ఖరీఫ్‌కు అవసరమైన వర్షాలు రానున్న రోజుల్లో కురిసి అన్నమయ్య జిల్లాలోని ఆయకట్టు రైతుల

## ప్రతి సమస్యకు

# పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యం

### టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు



మంగళగిరిలో టిడిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌తో కలిసి జగన్ మోహన్ రాజు ప్రజల వినతుల స్వీకరణ

రాజంపేట,జూన్28 ప్రభాతవార్త

ప్రజలకు సంబంధించి ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు అన్నారు. మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజా దర్బార్ లో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా తో కలిసి చమర్తి ప్రజల నుంచి స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ను ఏర్పాటు చేసి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుతో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన నాయకులకు అందులో స్థానం కల్పించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరి బాధ్యత అనేలా ప్రభుత్వం వ్యవహరి స్తుందని పేర్కొన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే ప్రభుత్వ ధ్యేయమని అందుకు తగిన ట్లుగానే పార్టీ కేంద్ర కార్యాలయంలో పక్కాగా ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమం ప్రజల పట్ల తెలుగుదేశం పార్టీ ఎంత బాధ్యతగా పనిచేస్తుందో తెలుస్తుందని చెప్పారు.

## సమస్యలను పరిష్కరించాలి..

# అధిక పని భారాన్ని తగ్గించాలి..

కడప కార్పొరేషన్, జూన్ 28 ప్రభాతవార్త:




తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, అధిక పనిభారాన్ని తగ్గించాలని పంచాయతీ కార్య దర్శులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కడప అంబేడ్కర్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సదర్భంగా ఏపీ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు అన్వ ర్‌బాష మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో తాము విపరీతమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నామన్నారు. ఉదయం 6 గంటల నుంచి పారిశుద్ధ్య పనులు మొదలుకొని గ్రామ, వార్డు సచివాలయ సర్వేలు, గుగూల్ మీటింగ్‌లు, వాట్సాప్ మెసెజ్‌లు, స్ప్రెడ్ షీట్, వివిధ యాప్స్‌లో ఫోటోలు, వీడియోలు అప్‌డేట్ చేయ డం, ఇందుకోసం ప్రజల మొబైల్ ఫోన్ల నుంచి ఓటీపీలు సేకరించడం తదితర పనులు అప్పగిస్తున్నారని తెలిపారు. ఏ శాఖలో లేని విధంగా పంచాయతీరాజ్‌లోనే ఐవీఆర్ఎస్ పద్దతి తీసుకు రావడం దుర దృష్టకరమన్నారు. సత్వరమే ఐవీఆర్ఎస్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. గ్రీన్ అంబాసిడర్లు, క్లాప్ మిత్రలను పంచాయతీలకే అప్పగించి పారిశుద్ధ్య పనులు చేయించాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులకు కేవలం రూ. 6 వేలు మాత్రమే గౌరవ వేతనంగా ఇస్తుండడంతో పనిచేసేందుకు ఎవరూ ముందుకు రావ డం లేదన్నారు. చెక్‌పవర్ సర్పంచ్‌కు ఉన్నప్పటికీ వారి గౌరవ వేతనాలు చెల్లించడానికి పంచాయతీ కార్యదర్శులను ఒత్తిడికి గురిచేయడం తగదన్నారు. పారిశుద్ధ్య కార్మికుల గౌరవ వేతనాన్ని పెంచి ప్రభు త్వమే వారిని నియమించాలని కోరారు. వీటితోపాటు పంచాయతీ కార్యదర్శుల ఇతర అనేక సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య నాయకులు సన రాజేష్, లక్ష్మీపతి, సాయిప్రతాప్‌రెడ్డి, సునీల్, ఎస్ఎండి యాకూబ్, లక్ష్మినారాయణరెడ్డి, జి.భాస్కర్, సీఎం గంగులయ్య, శ్రీనివాసులు, మహిళా ఉద్యోగ సంఘ నాయకురాళ్లు పాల్గొన్నారు.



## రైతులకు నష్టం వాటిల్లకుండా

# పరిహారం అందేలా చూడాలి





కడప, జూన్ 28 : ప్రభాతవార్త

జాతీయ రహదారుల విస్తరణ కోసం చేపట్టిన భూసేకరణలో భాగంగా.. ఉద్యాన పంటలు, వృక్షాలు కోల్పోతున్న రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా జేసీ అధితి సింగ్ సంబందిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల విస్తరణ కోసం చేపట్టిన భూ సేకరణలో ఉద్యాన పంటలు / చెట్లు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అంచనా ప్రక్రియపై.. శనివారం కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి సంబందిత అధికారులు, ఆయా డివిజన్ల ఆర్డీవోలు, తహశీలర్లతో జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జేసీ అదితి సింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిం చారు. ఈ సమీక్షకు ఎస్డీసి, ఎన్ హెచ్ పీడి వెంకటపతి, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు సా యిశ్రీ, చిన్నయ్య సంబందిత రీజియన్ల ఎన్ హెచ్ఏఐ, ఎన్ హెచ్ పీడిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ బెంగుళూరుకడపవిజయవాడ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూసే కరణ చేపట్టడం జరుగుతోందన్నారు. అందుకు సంబంధించి జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రయివేటు, అటవీ శాఖకు చెందిన పలు భూములను కొనుగోలు చేసి భూములు కోల్పోయినవారికి పరిహారం కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా చేపడుతున్న భూసేకరణ ప్రక్రియలో జమ్మలమడుగు, వి.ఎన్. పల్లె మండలాల్లో ఉద్యాన పంటలు కోల్పోతున్న రైతులకు ఎలాంటి నష్టం రాకుండా భూసేకరణ చట్టం లోని సంబందింత ప్రామాణికాలను పక్కాగా పాటిస్తూ పరిహారం అంచనాలను నివేదించాలన్నారు. వృక్షాల వయస్సు, చెట్ల పెంపకానికి ఎరువులు, ఫెర్టిలైజర్స్ ఇతర నిర్వహణకు సంబంధించి ఇప్పటివరకు రైతులు వెచ్చించిన వ్యయం తదితర అంశాలను ఉద్యాన వన శాఖ అధికారులు ఖచ్చితంగా, పారదర్శకంగా వ్యాల్యూయేషన్ చేయాలన్నారు. వేగవంతం చేయడం జరుగుతోందన్నారు. కాగా ఇంకా ఇంకనూ పెండింగ్ లోవున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ఏఐ పీడి అశోక్ కుమార్, ఆర్‌బి నేషనల్ హైవే ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, ఎన్‌హెచ్ ప్రాజెక్టుల ప్రనిధులు, ఫారెస్ట్, భూసేకరణ, రెవెన్యూ, ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పనులను సకాలంలో పూర్తి చేయాలి

ఒంటిమిట్ట జూన్ 28( ప్రభాతవార్త)

ఆంధ్ర భద్రాద్రి ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయ పరిసర భాగాల్లో గుత్తేదారు లు టిటిడి ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని టీటీడీ జేఈవో వీ రబ్రహ్మం శనివారం గుత్తేదారులను ఆదేశించడం జరిగింది. ముందుగా ఆయన టిటిడి ఆధ్వర్యంలో రా మాలయం వద్ద గుత్తేదారులు నిర్వహిస్తున్న పనులను పరిశీలించడం జరిగింది. అనంతరం గుత్తేదారులతో మాట్లాడుతూ టిటిడి అధికారులు ఇచ్చిన గైడ్లెన్స్ ప్రకారం అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆలయానికి వస్తున్న భక్తులకు ఆధ్యాత్మికత పెంపొందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. భక్తుల తాకిడి ఆలయం వద్ద దినదిన ప్రవర్ధమానం అవుతుండడం చేత భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా చర్యలు చేపట్టాల్సిన బాధ్యత పూర్తిగా తమ వైపు ఉందన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో భక్తులకు అందించు అన్నదాన, ప్రసాదాలు రోజు వస్తున్న భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని అన్న ప్రసాదం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రహదారి మార్గంలో వెళ్తున్న భక్తులకు అగుపించే విధంగా కళ్యాణ వేదిక వద్ద శంకు ,చక్రాలను ఏర్పాటు చేయాలన్నారు. భక్తులను ఆకట్టుకునేలా ఆలయ సమీపంలో 27 నక్షత్ర చెట్లను ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయ పరిధిలోని పెండింగ్ లో ఉన్న ఇంజనీరింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన గుత్తేదారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, ఎస్సీ వెంకటేశ్వర్లు, డిప్యూటీఈవోలు నటేష్ బాబు, ప్రశాంతి, ఈఈ లు నాగరాజు, సుమతి తదితరులు పాల్గొన్నారు.





## ఇమాం నగర్ లో తాగునీటి ఇబ్బందులు తొలగించండి



వేంపల్లె :జూన్ 28:(ప్రభాత వార్త)

వేంపల్లెలోని ఇమాం నగర్ లో ఉన్న తాగునీటి ఇబ్బందులను తొలగించాలని టిడిపి యువనేత యాసిన్ కోరారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో ఉన్న కార్యదర్శి మాధవరెడ్డిని టిడిపి యవనేత యాసిన్ కలిసి ఇమాం నగర్ లో రెండు రోజుల నుండి తాగునీటి సరఫరా కావడం లేదని పిర్యాదు చేశారు. రెండు రోజులు నుండి తాగునీరు రాక పోవడంతో అ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దీంతో వాటర్ స్కీమ్ సిబ్బందిని పిలిపించి తాగునీటి సరఫరాపై ఆరా తీశారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా ఇమాం నగర్ కాలనీకి నీటి సరఫరా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కార్యదర్శి చెప్పారు. అయా ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు ఉంటే ప్రజలు తన దృష్టికి తీసుకొని రావాలని ఆయన కోరారు. వాటర్ స్కీమ్ సిబ్బంది ప్రతి రోజూ ఆయా ప్రాంతాలను పరిశీలిస్తూ తాగునీరు రాని ప్రాంతాలను గుర్తించి నీరు సరఫరా అయ్యేలాగా పనులు చేపట్టాలని సిబ్బందిని కోరారు.

## ముఖ్య మంత్రి గారూ!నిరుద్యోగ భృతి ఎప్పుడు?

### ఆడబిడ్డ నిధి ఎక్క? 50 ఏళ్లకే పెన్షన్ మాటేమిటి?

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో నిరుద్యోగభృతి, ఆడబిడ్డనిధి, 50 ఏళ్లకే పెన్షన్ హామీలను ఎప్పటినుండి అమలు చేస్తారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రాజంపేటలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చేందుకు సూపర్ సిక్స్ హామీలు ప్రధాన కారణం అన్నారు. సంవత్సరం దాటినా వీటిలో చాలామటుకు అమలు కావడం లేదన్నారు. నిరుద్యోగ భృతి కింద నెలకు రూ 3000 లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు 3 పైసలు ఇవ్వలేదన్నారు. ఆడబిడ్డనిధి కింద 1959 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ 1500 ఇస్తామన్నారు. 15పైసలు ఇవ్వలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఆ ఊసే లేదన్నారు. ముఖ్యమంత్రి యువతను, ఆడబిడ్డలను, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలను నమ్మించి మోసగించడం న్యాయం కాదు. పై హామీలను అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో రాజంపేట అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూల భాస్కర్,రాజంపేట మండల శాఖ అధ్యక్షుడు మహాదేవయ్య,ఒంటిమిట్ట మండల శాఖ అధ్యక్షుడు గురవయ్య, సేవాదళ్ అధ్యక్షురాలు విజయకుమారి,శివయ్య నాయుడు, నాగూరు, అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, శేఖర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ పథకంపై ఇంటింటి ప్రచారం

పీలేరు జూన్ 28 ప్రభాతవార్త :



పీలేరులోని సిఎన్ఆర్ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో పీఎం సూర్య ఘర్ పథకంపై ఇంటింటి ప్రచారం చేపడుతున్నట్లు కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి అన్నారు. తమ కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు భాగంగా వారం రోజులపాటు పీలేరు మండలంలో దాదాపు పదివేల మందికి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నట్లు సైన్స్ విభాగపు అధ్యాపకులు బోధిషా వలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము మరియు ఉన్నత విద్యా మండలి ప్రవేశపెట్టిన కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు సామాజిక, సేవ, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా లభిస్తున్న పథకాలు మరియు వ్యక్తిగత నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఎంతో ఉపయోగపడుతోందని సిఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లావణ్య అన్నారు.

## బాలుర పాఠశాలకు బెంచీలు



ముద్దనూరు, జూన్ 28, ప్రభాతవార్త:

మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చెన్నారెడ్డి పల్లె గ్రామానికి చెందిన గుజ్జుల నరసింహులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకుని అమెరికాలో ఉద్యోగం చేస్తున్నడంతో పాఠశాల అభ్యున్నతికి తన వంతు సహాయం అందించాలని 40 వేల రూపాయల విలువచేసే బెంచిలను పూర్వ విద్యార్థి అన్నలు గుజ్జుల ఓబులేసు యాదవ్, రాజశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం నాడు వితరణ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. ఇరువురిని పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మాబు, పి ఈ టి మాధవరెడ్డి, గుజ్జుల కళ్యాణ్ యాదవ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఏడిగా సుబ్రమణ్యం

రైల్వే కోడూరు రూరల్ జూన్ 28, ప్రభాతవార్త:



రైల్వే కోడూరు వ్యవసాయ సహాయ సంచాలకులుగా సుబ్రహ్మణ్యం శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇక్కడ పనిచేస్తున్న కవిత బదిలీ కావడంతో రాయచోటి నందు పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం కోడూరు వ్యవసాయ సహాయ సంచారకులుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో వ్యవసాయ రైతులకు అందుబాటులో ఉండి సేవలను అందిస్తానన్నారు. ప్రతి రైతు బూసార పరీక్షల పట్ల ఆసక్తి చూపించాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని వ్యవసాయ రైతులకు అన్ని విధాల తమ సహాయ సహ కారాలు అందిస్తానని సుబ్రమణ్యం పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన వ్యవసాయ అధికారులు ఏడికి స్వాగతం పలికారు.

## విద్యార్థులు సవాళ్లను స్వీకరించాలి

రైల్వే కోడూరు రూరల్ జూన్ 28, ప్రభాతవార్త:

విద్యార్థులు సవాళ్లను స్వీకరించడం ద్వారా సమస్యలను అధిగమించవచ్చని వక్తలు పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని అనంతరాజుపేట ఉద్యాన కళాశాల 15 వ వార్షికోత్సవం వేడుకలు శనివారం నిర్వహించారు. కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వర్సిటీ డీన్ డాక్టర్ ఎం మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కృషి, పట్టుదలతో ప్రయత్నం చేయడం ద్వారా విజయం సాధించవచ్చన్నారు.. ఉద్యాన విద్యార్థులకు తమ కోర్సులో భాగంగా పంటల సాగుకు సంబంధించి నేర్చుకున్న విషయాలు క్షేత్రస్థాయిలో రైతులకు చేరేలా పనిచేయాలన్నారు.రైతులకు నిరంతరం సలహాలు, సూచనలు అందించాలని కోరారు. విద్యార్థులు పోటీ తత్వంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పీటీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యాన విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. విద్యార్థులు అనేక సవాళ్లను ఎదుర్కొని ఉద్యాన విద్య అభ్యసిస్తున్నారన్నారు.. తాము చదివిన చదువుతో సమాజ అవసరాలను తీర్చాలని కోరారు. జీవన నైపుణ్యాల అవసరాన్ని వివరించారు. విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకొని ఉన్నత స్థానాల్లో స్థిర పడాలని పిలుపునిచ్చారు. కళాశాల విద్యార్థి వ్యవహారాల అధికారిణి డాక్టర్ సయ్యద్ సదరున్నీషా తన ప్రసంగంలో విద్యార్థులు వివిధ రంగాల్లో సాధిస్తున్న ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రాజనాయక్, డాక్టర్ బయన్న, డాక్టర్ ముకుంద లక్ష్మి, డాక్టర్ శారద, డాక్టర్ లలిత తదితరులు పాల్గొన్నారు. కళాశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.



## పంజం మృతి వైసిపికి తీరని లోటు



రైల్వే కోడూరు రూరల్ జూన్ 28, ప్రభాతవార్త:

వైసిపి సీనియర్ నేత పంజం సుకుమార్ రెడ్డి మృతి చెందడం పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం అనంతరాజుపేట తూరుపల్లి పంజం సుకుమార్ రెడ్డి మృతదేహం వద్ద ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మాజీ శాసనసభ్యులు కొండూరు ప్రభావతమ్మ, మాజీ స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, విజయ్ రెడ్డి తోపాటు మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు, ధ్వజారెడ్డి తోట శివ సాయిలు పంజం సుకుమార్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్నారు. పంజం సుకుమార్ రెడ్డి అకస్మికంగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ సుకుమార్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు.

## దళిత, గిరిజన సమస్యలను పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్

కెవిపల్లి జూన్ 28 ప్రభాతవార్త ;

కె.వి పల్లి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మరియు మానీటరింగ్ సమావేశం తహసిల్దార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన మండల అధికారులతో పాటు మండలంలో ఉన్నటువంటి మీద దళిత ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు. వివిధ శాఖలకు సంబంధించి ఆ శాఖకు సంబంధించిన మండల స్థాయి అధికారులు వివరణ ఇచ్చారు ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, శాఖలకు సంబంధించి, అధికారులు, దళితుల పట్ల వ్యవహరిస్తున్న తీరు పట్ల దళిత నాయకులు, అధికారులను నిలదీశారు ముఖ్యంగా ఎస్టీ గిరిజనలు భూ సమస్య ఎందుకు పరిష్కరించలేదని తహసిల్దార్, ఎస్పైను వారు ప్రశ్నించారు, అదేవిధంగా వెలుగు స్వయం సహాయక సంఘాలలో దళితులకు ప్రాధాన్యమిచ్చి అందరికీ రుణాలు ఇవ్వాలని వారు కోరారు మండలంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను త్వరగా తిన పూర్తిచేసి మండల నిరుద్యోగ దళిత యువకులకు ఉపాధి కల్పించాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా దళితులకు రాజకీయాలతో సంబంధం లేకుండా ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. బ్యాంకర్లు సిబిల్‌తో సంబంధం లేకుండా రిజర్వ్ బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా స్టాండ్ ఆఫ్ ఇండియా, ముద్ర, రుణాలు ఇవ్వాలని వారు అధికారులను కోరడం జరిగింది. దానితోపాటు ప్రభుత్వ రాయితీతో ఇచ్చే వ్యవసాయ పనిముట్లను రాజకీయ జోక్యం లేకుండా దళిత కుటుంబాలకు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సీనియర్ నాయకులు ముల్లంగి చంద్ర, ఆంజనేయులు, పురుషోత్తం, టిఎల్ వెంకటేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి ఆరోగ్యం దేశానికి సౌభాగ్యం



ఆరోగ్య సిబ్బందికి సూచన సలహాలు తెలుపుతున్న దృశ్యం

పీలేరు జూన్ 28 ప్రభాతవార్త :

రాష్ట్రీయ బాల ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము తలుపులలో అందరి ఏయన్ యం, లకు మరియు యంయల్ హెచ్ పి/సిహెచ్ఒ లకు శిక్షణ కార్యక్రమం వైద్యురాలు శ్రీగిరీష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టుక నుండి ఆరు సంవత్సరాల చిన్నారుల యొక్క పుట్టుకతో వచ్చే ఆరోగ్య లోపాలు మరియు వ్యాధులను ఆరోగ్య సిబ్బందిచే త్వరలో సంబంధిత రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు ఇంటింటి సందర్శనలో సూచించిన పద్ధతిలో కనుగొని మెరుగైన సూచనలు సలహాలు, చికిత్సలకై ఉన్నతస్థాయి ఆసుపత్రులకు మెరుగైన చికిత్సకై రెఫరల్ చేయడం జరుగుతుందని తెలుపుతూ, అందరి సహాయ సహకరలతో ఆరోగ్య సమస్యలు లేని చిన్నారుల లోకాన్ని నిర్మిద్దామని డా: శ్రీగిరీష సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో క్షేత్ర స్థాయి పర్యవేక్షణ అధికారులు పాల్గొన్నారు.

## త్వరలో అందరికి అందుబాటులో అన్న క్యాంటీన్

### వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి

పీలేరు జూన్ 28 ప్రభాతవార్త :

పీలేరు కార్మికులు, పేదలకు ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తూ అన్నార్తుల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్ ఎంతో ఉపయోగపడుతుందని, పీలేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, పీలేరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో మండల సర్వేర్ ప్రబంధ, వినోద్ కుమార్ లు మార్కెట్ యార్డ్ ఆవరణలో చైర్మన్ పురం రామ్మూర్తి తో కలిసి శనివారం స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి మాట్లాడుతూ అన్నం కోసం ఎవరు అలమటించకూడదని తక్కువ ధరకే అన్నా క్యాంటీన్ భోజనం అందరికి అందుబాటులో తేవాలన్న సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. 2014 2019 మధ్యకాలంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో అన్న క్యాంటీన్లు నిర్వహించారని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి వాటిని మూసివేసిందని ఇక మళ్లీ కూటమి పార్టీ అధికారంలో వచ్చాక ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ తిరిగి అన్న క్యాంటీన్లు పునః ప్రారంభించి పేదలు, కార్మికులు, అందరికి నాణ్యత కలిగిన ఆహారం అందుబాటులోకి తీసుకు రానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ రైతు మార్కెట్ యార్డు కార్యదర్శి హరినాథ్, ఖాదర్, మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ సిబ్బందితో కలిసి స్థలం పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి

## 25వ రోజు కొనసాగిన కార్మికుల సమ్మె

### చెవిలో పూవ్వులు పెట్టుకొని నిరసనలు



చెవిలో పూవ్వులు పెట్టుకొని నిరసన చేస్తున్న దృశ్యం

మదనపల్లె, జూన్ 28 ప్రభాతవార్త :

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు శనివారం 25వ రోజు సమ్మెను యదావిధిగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంజనీరింగ్ కార్మిక జేఏసి నాయకులు ఎంఎస్.కన్నయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు పూర్తిస్థాయిలో విధులు బహిష్కరించి సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. పట్టణంలో, వీధిలైట్లు, తాగునీటి సరఫరాను బంద్ చేసి సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల్లోనూ శాంతియుత సమ్మె నిరసన చేస్తున్నా ప్రభుత్వం ఏమీ పట్టనట్లు వ్యవహరి స్తోందన్నారు. ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులకు అన్యాయం చేస్తున్నదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు కూడా రాకుండా అన్యాయం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ జేఏసి నాయకులు ఎస్‌కె.రెడ్డప్ప, నాగరాజు, గోపాల్‌క్రిష్ణ, సజాద్‌కుమార్, బాలక్రిష్ణ, కుమార్, మహేష్, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

## హార్సిలీహిల్స్‌ను పతాంజలికి అప్పగిస్తే ఊరుకోం

### కాంగ్రెస్, సిపిఐ నాయకులు హెచ్చరిక





నిరసన తెలుపుతున్న కాంగ్రెస్, సిపిఐ నాయకులు

మదనపల్లె, జూన్ 28 ప్రభాతవార్త :

ప్రముఖ పర్యాటక కేంద్రం, పేదల ఊటీగా ఉన్న హార్సిలీహిల్స్‌ను పతాంజలి కంపెనీకి అప్పగిస్తే ఊరుకోమంటూ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్, సిపిఐ నాయకులు పిఎల్. నరసింహులు హెచ్చరించారు. శనివారం వారు హార్సిలీహిల్స్‌ను సందర్శించి టూరిజం కార్యాలయం వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రా ఊటీగా పేర పొందిన ఈ ప్రాంతాన్ని కార్పోరేట్ సంస్థలకు అప్పగిస్తే రేవ్ పార్టీలకు నిలయంగా మారుతుందన్నారు. కొండపై ఉన్న సహజవనరులు, అటవీసంపద క్షీణిస్తుందన్నారు. ప్రకృతికి నిలయంగా ఉన్న ఈ ప్రాంతాన్ని 18వ శతాబ్దంలోనే బ్రిటీష్ ప్రభుత్వం గుర్తించి హార్సిలీహిల్స్‌ను అభివృద్ధి చేసిందన్నారు. చరిత్ర కలిగిన హార్సిలీహిల్స్‌ను పతాంజలి అనే కార్పొరేట్ సంస్థకు అప్పగిస్తే 95శాతం శ్రమజీవులు వీధిన పడుతారన్నారు. యోగా పేరుతో హార్సిలీహిల్స్‌ను అప్పగించడం ఎంతవరకు సమంజసం కాదన్నారు. కూటమి ప్రభుత్వం ఈ విధానాన్ని విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు మనోహర్‌రెడ్డి, మురళి, తంబయ్యశెట్టి పాల్గొన్నారన్నారు.

## 30న మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

మదనపల్లె, జూన్ 28 ప్రభాతవార్త :

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం 30న సోమవారం సాయంత్రం 4 గంటలకు జరుగుతుందని ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి అన్నిశాఖల అధికారులు, కౌన్సిలర్లు హాజరు కావాలన్నారు. కౌన్సిల్ సమావేశంలో పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజాసమస్యలపై చర్చించి అజెండాను ఆమోదించడం జరుగుతుందన్నారు. ప్రజా అవసరాల మేరకు చేపట్టే పనులు కూడా గుర్తించడం జరుగుతుందన్నారు.

## సబ్‌కలెక్టరేట్ వద్ద పాత్రికేయులు నిరసనలు



ఏఓకు వినతిపత్రం ఇస్తున్న పాత్రికేయులు

మదనపల్లె, జూన్ 28 ప్రభాతవార్త :

తెలంగాణలో మహాన్యూస్ ఛానల్‌పై దాడి చేయడాన్ని నిరసిస్తూ మదనపల్లె ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం సబ్‌కలెక్టరేట్ వద్ద పాత్రికేయులు నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి వంశీ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రమేష్‌లు మాట్లాడుతూ తెలంగాణలో వాస్తవాలు ప్రచురించిన మహాన్యూస్ ఛానల్ కార్యాలయంపై టిఆర్ఎస్ నేతలు దాడిచేయడం అమానుషమన్నారు. దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పాత్రికేయులకు, కార్యాలయాలకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకమని ప్రజల పక్షాన పోరాడుతున్న పత్రికలు, ఛానల్స్‌పై దాడిచేయడం పట్ల వారు ఖండించారు. దాడికి పాల్పడ్డ టిఆర్ఎస్ కార్యకర్తలను అరెస్టు చేయాలన్నారు. అనంతరం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో దాడిని నిరసిస్తూ సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓ నిర్మలాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు జీవి.శివారెడ్డి, నక్కంటి మోహన్, గోఫి, శ్రీనివాసులు, హెచ్ఎం టీవి శ్రీనాథ్,, బాలు, గుణశేఖర్, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనర్హులకు కార్పోరేషన్ సబ్సిడీ రుణాలు

### బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్

మదనపల్లె, జూన్ 28 ప్రభాతవార్త :

అనర్హులకు కార్పోరేషన్ రుణాలు మంజూరు చేస్తున్నారని బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్ ఆరోపించారు. కార్పోరేషన్ రుణాల మంజూరు ఎంపిక ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలపై శనివారం బహుజన యువసేన ఆధ్వర్యంలో ఆయన మున్సిపల్ కార్యాలయంలోని సి-1కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బలహీనవర్గాల ఆర్థికాభివృద్ధి కొరకు ఆర్థికసాయం అందించాలన్న ఉద్దేశ్యంతో కార్పోరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అయితే అర్హత కలిగిన వారిని పక్కన పెట్టి అధికారా పార్టీ నాయకులు సిపారసు చేసిన వారి ధరఖాస్తులకు మాత్రమే రుణాలు మంజూరు చేస్తున్నారన్నారు. మిగిలిన ధరఖాస్తులు పక్కన పెట్టి అవకతవకలకు పాల్పడుతున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి అర్హత కలిగిన బలహీన వర్గాల వారికి కార్పోరేట్ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులకు రుణాల మంజూరులో అన్యాయం జరిగితే లోకాయుక్త, కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరిక్రిష్ణ, జిలాని బాషా, పూర్ణచంద్ర, శశికుమార్, నిజామ్, వినయ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## పనిబారం తగ్గించాలి - పంచాయితీ కార్యదర్శులు



ఎంపిడిఓకు వినతిపత్రం సమర్పించిన దృశ్యం

కురబలకోట, జూన్ 28 ప్రభాతవార్త :

గ్రామ పంచాయితీ కార్యదర్శులపై పనిభారం తగ్గించాలని కోరుతూ ఏపి పంచాయితీ కార్యదర్శుల సమాఖ్య పిలుపు మేరకు నిరసన తెలుపుతూ కురబలకోట ఎంపిడిఓ గంగయ్యకు వినతిపత్రాన్ని సమర్పించారు. వారు పంచాయితీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి సామూహిక సెలవుపై వెళ్ళుటకు అనుమతించాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీలు రామప్ప, ఉదయ్‌కుమార్, శేషగిరికుమార్ తదితరలు పాల్గొన్నారు.

## మిట్స్‌లో ప్యాకల్టి డెవలప్‌మెంటు సదస్సు



జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభిస్తున్న దృశ్యం

కురబలకోట, జూన్ 28 ప్రభాతవార్త :

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం జేఎన్‌టియుఏ ప్యాకల్టి డెవలప్‌మెంటు సెంటర్‌తో కలసి వాంటమ్ న్యూరోమారటింగ్ కంప్యూటింగ్ ఫర్ సస్టైనబుల్ జనరేటీవ్ ఏఐపై ప్యాకల్టి డెవలప్‌మెంటు ప్రోగ్రామ్‌ను శనివారం జ్యోతి ప్రజ్వళనచేసి ప్రారంభించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా పుదిచ్చేరిలోని నేషనల్ ఇన్‌స్టూట్‌ఆఫ్ టెక్నాలజీకి చెందిన అసోసియేట్ ప్రొపెసర్ డాక్టర్ బి.సురేంద్ర మాట్లాడుతూ న్యూరో మార్కిటింగ్ కంప్యూటింగ్‌లో ఉద్భవిస్తున్న దోరణలు, జనరేటీవ్ ఏఐని అభివృద్ధి చేయడంలో దానిపాత్రపై అంతర్ దృష్టాలను పెంచుకోవడం జరిగిందన్నారు. క్వాంటమ్ ఇంజనీరింగ్ స్థిరమైన ఏఐ నమూనాల అత్యధిక రంగాల్లో ప్యాకల్టి సభ్యుల భోదనా సామర్థ్యాలను పంపొందించడే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్తలు, పరిశ్రమల నిపుణుల సెషన్లు ఉంటాయని మానవ మెదడును ప్రేరణ పొందిన శక్తి సామర్థవంతమైన మరియుక్వాంటమ్ ప్రేరిపితం ఆర్‌ఓరిథమ్‌లపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఆరోగ్య సంరక్షణ, మీడియా వంటి విద్యారంగాల్లో ప్రభావితం చేసేలా జనరేటీవ్ ఏఐ వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రామనాథన్, విభాగాదిపతి డాక్టర్ శ్రీదేవి, కన్వీనర్ డాక్టర్ నిధ్యా, అధ్యాపకులు పాల్గొన్నారు.

## శరవేగంగా నట్టల నివారణ చర్యలు.



తంబళ్లపల్లె జూన్28 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలంలో గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం శరవేగంగా చేపట్టినట్లు మండల పశు వైద్యాధికారి విక్రమ్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 26 నుండి మండలంలోని 85 వేల గొర్రెలు, మేకలకు వైద్య సిబ్బందిచే గొర్రెల పెంపకం దారుల ఇంటికి వెళ్లి నట్టల నివారణ మందు తాపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం జులై 10వ తేదీ వరకు జరుగుతుందని గొర్రెల నట్టల నివారణ మందు తప్పిస్తే గొర్రెలు ఆరోగ్యంగా ఉండటమే కాక వేగం గా బరువు పెరగడం తోపాటు సకాలంలో ఈనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి గొర్రెలు కాపర్లు సహకరించాలని కోరారు.

## సారా రహిత ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్షం



రామసముద్రం జూన్ 28 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయ 2.0 కార్యక్రమంలో భాగంగా సారా రహిత ఆదర్శ గ్రామాలుగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎక్సైజ్ ఎస్సై జబీ ఉల్లా అన్నారు. శనివారం చెంబకూరు గ్రామ పంచాయితీ, దిన్నిమీద హరిజనవాడ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో నవోదయ 2.0 కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మదనపల్లి ఎక్సైజ్ ఎస్సై జబీవుల్లా మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి సమిష్టి కృషి అవసరమని తద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్తుతో పాటు పెద్దవారు తాగుడికి బానిస కాకుండా కుటుంబాన్ని చక్కగా చూసుకుంటారని ప్రతి ఒక్కరూ నాటు సారాకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. అనంతరం దిన్నిమీద హరిజనవాడను సారా రహిత గ్రామంగా డిక్లేర్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, ప్రముఖ విద్యావేత్త సదుం రవి వీఆర్వో గౌరి, మహిళా పోలీస్ రేవతి, ఉపాధ్యాయులు,ప్రొహిబిషన్ సిబ్బంది, విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కారు ఢీ కొట్టి యువకుడు దుర్మరణం

మదనపల్లెక్రైమ్, జూన్ 28 ప్రభాతవార్త.



మదనపల్లె కర్ణాటక సరిహద్దులోని కర్ణాటక బార్డర్ చెక్ పోస్టు వద్ద శనివారం కారు ఢీ కొట్టి ప్రకాశం జిల్లా యువకుడు మృతి చెందిన సంఘటన మదనపల్లిలో చోటుచేసుకుంది. రాయల్పాడు పోలీసుల కథల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశం జిల్లా, పెద్దచెర్లోపల్లి మండలం, మురగామి వీధిలో నివాసమున్న పెద్దిరెడ్డి ఎరుకలయ్య కొడుకు పేరారెడ్డి (32) భవన కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఇతను శనివారం మధ్యాహ్నం బెంగుళూరు నుంచి స్వగ్రామం కు వెళ్తుండగా కర్ణాటక మదనపల్లి సరిహద్దులో ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పేరారెడ్డిని కర్ణాటక 108 వాహనములు మదనపల్లి ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రాయలపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం ను శవపరీక్షల నిమిత్తం ఆసుపత్రి మార్చురిలో ఉంచారు.

## నాటు సారా రహిత గ్రామముగా కె వడ్డేపల్లి



లక్కిరెడ్డిపల్లి : జూన్ 28 ప్రభాతవార్త

మండలంలోని కే వడ్డేపల్లి గ్రామం నాటు సారా రహిత గ్రామముగా ప్రకటించడం జరిగిందని లక్కిరెడ్డిపల్లి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కిషోర్ కుమార్ పేర్కొన్నారు. శనివారం కోనంపేట గ్రామ పంచాయతీలోని కే వడ్డేపల్లి (సి విభాగం) నాటు సారా రహిత గ్రామం (గ్రీన్ విలేజ్‌గా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ అన్నమయ్య జిల్లా వారి ఆదేశాల మేరకు మద్య నిషేధం మరియు అబ్కారీ స్టేషన్ పరిధిలోని కే వడ్డేపల్లి గ్రామాన్ని మండల గ్రామ రెవెన్యూ మహిళా పోలీస్ గ్రామ కమిటీ సభ్యులు అటవీశాఖ బీట్ అధికారి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ స్వయం సహాయ సహకారంతో కొన్ని నెలలుగా నాటు సారా రహిత గ్రామముగా మార్చుటకు విస్తృతంగా దాడులు జరిపి నాటు సారా త్రాగడం వలన కలిగే అనార్థాలపై మరియు చట్టాలపై అవగాహన కల్పించి మరియు పాత ముద్దాయిలను అనుమానితులను తాసిల్దార్ వద్ద సత్ప్రవర్తన నిమిత్తము బైండోవర్ చేయడం ద్వారా గ్రామం నందు పూర్తిస్థాయిలో నాటు సారాను అరికట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం గ్రామం నందు నాటుసారా తయారీ రవాణా మరియు అమ్మకములు లేకుండా ప్రశాంతంగా ఉంటున్నారు కావున గ్రామ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు సమక్షంలో కే వడ్డేపల్లి గ్రామంలో సారా రహిత గ్రామముగా ప్రకటించడమైనది అని తెలిపారు. తదుపరి గ్రామంలో ఎవరైనా నాటు సారాయి తయారు చేసినా అమ్మినా రవాణా చేసిన సమాచారం ఇవ్వాల్సిందిగా టోల్ ఫ్రీ నెంబర్లను 14405, 9440902594, 9177017497 తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై రవీంద్రబాబు, ఎక్సైజ్ ఎస్సై అహమ్మద్ అలీ, గీత, రెడ్డిశ్వరి, బీట్ ఆఫీసర్ రెడ్డయ్య, వీఆర్వో యామిని, మహిళా పోలీస్ అంజుమ్, అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ ప్రతిభా పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ



రాజంపేట,జూన్28 ప్రభాతవార్త

స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో బీఫార్మసీ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఎన్ ఐ పి ఈ ఆర్ 2025), జిపిఎటీ 2025లో విద్యార్థులు ప్రతిభ చాటారు. జాతీయ స్థాయిలో నైపర్ ఎగ్జామ్ లో సంగాల నవీన 3194 ర్యాంకు సాధించగా, జీప్యాడ్ పరీక్షలో బుర్రు సుజయ్ 3964 ర్యాంకు సాధించారు. ఈ విజయాన్ని సాధించినందుకు అన్నమాచార్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఈ.సాయి బాబా రెడ్డి విద్యార్థులను అభినందించారు. తమ కళాశాల విద్యార్థులకు జాతీయ స్థాయిలో ర్యాంకులు రావడం పట్ల అన్నమాచార్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. స్వర్ణలత ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ ఇద్దరు విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని మిగతా అందరూ ఫార్మసీ విద్యార్థులు చక్కగా చదివి మంచి భవిష్యత్తు సాధించాలని ఆకాంక్షించారు.

## వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించండి



బద్వేల్. జూన్28 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పట్టణ ఆరోగ్య కేంద్రం కోటవీధి,గాండ్ల వీధి సచివాలయం పరిధిలోని గాండ్ల వీధి నందు స్టాప్ డయోరియా క్యాంపెయిన్ నిర్వహించి 0 5 సంవత్సరాల వయసులోనే చిన్నపిల్లలు వారికి వచ్చు డయోరియా వ్యాధిని గురించి తల్లులకు ఆరోగ్య విద్య ద్వారా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య అవగాహన కల్పించడమైనది, ఈ కార్యక్రమంలోప్రతి తల్లి 05 సంవత్సరాల వయస్సు ఉన్న చిన్న పిల్లలకు వచ్చు డయోరియాల వ్యాది కి తీసుకొనవలసిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత పైన,పరిసరాల పరిశుభ్రత పాటించి, వ్యాధి నిరోధక టీకాల ఇప్పించి ఐదు సంవత్సరాల పిల్లలు అందరికి కూడా విటమిన్ ఏ ద్రావణం మరియు సంవత్సరంలో పిల్లలకు రోట వైరస్ వ్యాక్సిన్ ఇప్పించి ఐదు సంవత్సరాల లోపు పిల్లల మరణాలను నివారణ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య ఏఎన్ఎం నాగరాజమణి, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్స్ పాల్గొనడం అయినది.

## పీజీ సెట్ లో అన్నమాచార్య ఫార్మసీ విద్యార్థులకు ర్యాంకుల పంట





రాజంపేట,జూన్28 ప్రభాతవార్త

స్థానిక అన్నమాచార్య ఫార్మసీ విద్యార్థులు ఏపీ పీజి సెట్ లో ర్యాంకుల పంట పండించారు. రాష్ట్రస్థాయిలో 54, 59 ర్యాంకులను సాధించి అద్భుత ప్రతిభ చాటారు. ప్రతిభను చాటాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి స్వర్ణలత తెలిపారు. ఈ విజయాన్ని సాధించినందుకు అన్నమాచార్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అయిన డాక్టర్ ఈ సాయి బాబారెడ్డి బి సుజై అను విద్యార్థిని అభినందించారు.అలాగే ఏపీ పీజీ సెట్ లో సుమారు 30 మంది విద్యార్థులు పరీక్ష హాజరు కాగా హాజరైన ప్రతి ఒక్క విద్యార్థి అర్హత ర్యాంకును సాధించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణలత తెలిపారు. పీజీ సెట్ పరీక్షలో ఎస్ నవీన 54 ర్యాంకు , బి పద్మ తులసి 59 వ ర్యాంకు, పి.ఇందులహరి 147 వ ర్యాంకు, కే.తనూజ 223 ర్యాంకు, బురు సుజయ్ 239 ర్యాంక్ ,పి.తేజస్వి 273 వ ర్యాంకులను సాధించారు. ఫలితాలు వెలువడిన తర్వాత విద్యార్థులు ఈ అర్హతను సాధించడానికి కళాశాల అధ్యాపక బృందం అందించిన విద్యను చేసిన ప్రోత్సాహానికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నమాచార్య విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ సి.గంగిరెడ్డి ,వైస్ చైర్మన్ సి.ఎల్లారెడ్డి,కోశాధికారి సి.అభిషేక్ రెడ్డి, చైర్మన్ డాక్టర్ సి.రామచంద్రరెడ్డి విద్యార్థులను ,అధ్యాపక బృందాన్ని బృందాన్ని అభినందించారు. అన్నమాచర్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఈ.సాయిబాబారెడ్డి ఈ మేరకు ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణలతతో మాట్లాడి అభినందించారు.









## పేద ప్రజలకి ఉచిత మెడికల్ క్యాంప్



రాజంపేట,జూన్28 ప్రభాతవార్త

ఊటుకూరులో పేద ప్రజలకోసం స్థానిక టిడిపి నేత మన్నేరు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. శనివారము ఊటుకూరు పంచాయతి ఆఫీసు దగ్గర రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నుంచి వచ్చిన వైద్యులు పంచాయతి నుండి పేద వారు, ఎంతో మంది ప్రజలు వచ్చి బీపీ, సుగర్ ఇంకా చాలా వ్యాధులకు వచి చెకప్ చేయించుకొన్నారు. వారికి తగిన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవస్ నరసింహులు, పి. సుధాకర్, ఉదయగిరి రమణ, కారుమంచి శివాయ, ఊటుకూరు సర్పంచ్ ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఆషాడ మాస పూజా కార్యక్రమం



గోపవరం, జూన్ 28, ప్రభాతవార్త

గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు శనివారం ఆషాడమాసం ప్రారంభంతో వైభవంగా అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. స్వామి అమ్మవారు ప్రత్యేక పూల అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు, తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ 5/07/2025 వ తేదీన స్వాతి నక్షత్రం స్వామి వారి జన్మ నక్షత్రం కనుక శనివారము ఆషాడ మాసం స్వాతి నక్షత్రం రావడం అనేది చాలా అరుదుగా వస్తుంది అని ఆలా వచ్చిన రోజున స్వామి వారి అభిషేకం చూసిన దర్శనం చేసుకున్న ఋణ విముక్తి, పూర్వజన్మ పాపకర్మ దోషాలు,అలాగే పలు రకాల చీడ పీడ దోషాలు తొలగిపోతాయని, నవగ్రహాలు కూడా శాంతించపడతాయని కావున ప్రతి ఒక్కరు స్వామి వారి అభిషేకం దర్శనంలో పాల్గొని మీ కోరికలను స్వామివారికి విన్నపించుకుని సంపూర్ణ ఆశీర్వచనం పొందగలరని తెలియజేశారు. తదుపరి అన్నదాన కైంకర్యం నిర్వహించడం జరిగినది అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు. నెల్లూరు జిల్లా దుత్తలూరు గ్రామానికి చెందిన రాచూరి రవీంద్ర , సతీమణి ఆదిలక్ష్మిలు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## రీజెన్సీ నలంద ప్రాంగణంలో కృత్రిమ మేధ శిక్షణ



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

2025, 26 నుండి ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు, కృత్రిమ మేధ టెక్నాలజీ పై క్లాసులు రాజంపేట రీజెన్సీ కళాశాల విద్యార్థులకు నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ జి. ఎన్. నాయుడు సలహా దారులు డాక్టర్ బర్ల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి నుండి, పిల్లలకు, రేపటి సాంకేతిక విషయాలపై, అవగాహన కలుగజేయటం ఇదే మొదటి సారి అని చెప్పారు. ప్రభుత్వ పాలసీ లకు అనుగుణంగా ప్రైమరీ క్లాసులనుండి, కృత్రిమ మేధ క్లాసులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు, విద్యార్థులలో అనూహ్య స్పందన రావటం వలన, భవిష్యత్తులో దీన్ని ఇంకా పెద్ద ఎత్తున చేయనున్నామని, చైర్మన్ డాక్టర్ జి. ఎన్. నాయుడు తెలిపారు. ఆంధ్ర రాష్ట్రం లో ఇది ప్రప్రథమంగా, రీజెన్సీ నలంద విద్యాలయాల్లో నే, క్రొత్తగా ఏర్పాటుచేసి, హైదరాబాద్ నుండి ఏ ఐ నిపుణులైన, డాక్టర్ బర్ల వెంకటేశ్వర్లు దీనిని బోధించుచున్నారని తెలిపారు ఇన్ని సదుపాయాలు ఏర్పాటు చేసిన రీజెన్సీ యాజమాన్యానికి స్థానిక విద్యార్థులు వారి తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

## తిరుమల ట్రస్ట్ బెంగళూరు వారు సేవలు అభినందనీయం





బద్వేల్ అర్బన్, జూన్ 28, ప్రభాత వార్త

తిరుమల ట్రస్ట్ బెంగళూరు వారి సహకారంతో బద్వేల్ మున్సిపాలిటీ పరిధి మహమ్మద్ కాలనీ రాజీవ్ విద్యా మిషన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యాసామాగ్రిని శనివారం ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, వల్లంకొండు ధనలక్ష్మి, ముచ్చర్ల సుజాత,మెంటా సౌజన్య లక్ష్మీల ఆధ్వర్యంలో పుస్తకాల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూరజ్ జువెలర్స్ మహమ్మద్, 21, 22 వార్డుల ఇన్చార్జ్ మాచుపల్లి లక్ష్మీదేవి మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా బద్వేల్ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తిరుమల ట్రస్ట్ బెంగళూరు వారి సహకారంతో విద్యాసామాగ్రి అందజేయడం చాలా సంతోషకరమన్నారు, అనంతరం లక్ష్మీదేవి తిరుమల ట్రస్ట్ బెంగళూరు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోవు రోజుల్లో మరికొందరు స్వచ్ఛంద సేవా సంస్థ వారు కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సేవలు అందించే విధంగా కృషి చేయాలని వారు పలువురికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి,కమలమ్మ, బి,విజయమ్మ, డి.సుబ్బారాయుడు, వెంకటసుబ్బయ్య, ఆర్ శ్రీదేవి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు పెన్నులు :** పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత వారికి అవసరమైన పెన్నుల వితరణ వారి చేతుల మీదుగా పలువురికి అందజేశారు

**బిస్కెట్లు వితరణ :** పాఠశాలలో చదివె చిన్నారులకు 21, 22 వార్డ్ ఇంచార్జ్ మాచుపల్లి లక్ష్మీదేవి సహకారంతో పలువురికి బిస్కెట్లు వితరణ కార్యక్రమాన్ని వారి చేతులు మీదుగా అందజేశారు, రాబోవు రోజుల్లో పాఠశాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు

## ప్రజలకు - ప్రభుత్వానికి వారధిగా పత్రికలు

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



మదనపల్లె, జూన్ 28 ప్రభాతవార్త :

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పత్రికలు, న్యూస్ చానల్స్ పనిచేస్తాయని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. తెలంగాణలోని హైదరాబాద్‌లో మహాన్యూస్ ఛానల్‌పై దాడి చేయడాన్ని ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వాస్తవాలు ప్రచారం చేసే ఛానళ్ళ, పత్రికలపై దాడిచేయడం హేయమైన చర్య అన్నారు. అక్కడి టిఆర్ఎస్ నాయకులు న్యూస్ ఛానల్‌పై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా ప్రధాన భూమిక పోషిస్తున్న విషయం టిఆర్ఎస్ పార్టీ నేతలు గుర్తించాలన్నారు. ఇలాంటి చర్యలను ఎవరూ సమర్థించరన్నారు. మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తెలంగాణ ప్రభుత్వం దాడి చేసిన వారిని శిక్షించాలన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్య సంరక్షణ పై దృష్టి సారించాలి



ప్రొద్దుటూరు, జూన్ 28, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ ఆరోగ్య సంరక్షణపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు తగు పరీక్షలు చేసుకొని తగిన మెడిసిన్ తీసుకొని తమ ఆరోగ్యాలను సంరక్షించుకోవాలని శ్రీ శ్రీ హోలిస్టిక్ ఆసుపత్రి వైద్యులు సూచించారు. శనివారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని రిలయన్స్ ట్రెండ్స్ ఎదురుగా వున్న కె సి పుల్లయ్య స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నందు శ్రీ శ్రీ హోలిస్టిక్ ఆసుపత్రి వారి సహకారంతో కె సి పుల్లయ్య పౌండేషన్ ఛైర్ పర్సన్ కృష్ణవేణమ్మ, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో స్థానిక గాంధీ రోడ్డు లోని శ్రీశ్రీ హోలిస్టిక్ ఆసుపత్రి వైద్యులు కార్డియాలజిస్టులు రాజశేఖరశర్మ, బి.ఎల్.ఎన్.రెడ్డి, ఆర్థో విభాగ వైద్యులు హరీష్ బాబు, జనరల్ మెడిసిన్ వైద్యులు నాగశేఖర్ రెడ్డి విచ్చేసి ప్రజలకు వైద్య సేవలు అందజేశారు. ఈ సందర్భంగా దాదాపు 200 మంది ప్రజలు విచ్చేసి, వైద్య సేవలు పొంది, అవసరమైన వారు పరీక్షలు, మందులు అందుకున్నారు. మెరుగైన చికిత్స కోసం గాంధీ రోడ్డు లోని హాస్పిటల్ కు రెఫర్ చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న వైద్య బృందం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య సంరక్షణ పై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హోలిస్టిక్ హాస్పిటల్ సిబ్బంది నరసింహ, కెసి పుల్లయ్య ఫౌండేషన్ సిబ్బంది చలపతి పాల్గొన్నారు.

## లక్ష్మిపాళెం ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు



బద్వేలు,జూన్ 28, ప్రభాతవార్త :

ఎంతో ప్రసిద్ది గాంచిన లక్ష్మిపాళెంలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవాలయానికి దేవాదాయశాఖ ప్రత్యేక నిధులు కేటాయించింది. దీనికోసం ఇప్పటికే నిధులు విడుదల చేయడంతో అబివృద్ధిపై దృష్టిపెట్టారు.ఇందులో భాగంగా గత 5 సంవత్సరాలుగా రథం పనికిరాకుండా పోవడంతో త్వరలో రథానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయనున్నారు. దాతల సహకారంతో నూతన రథం ఏర్పాట్లపై దృష్టిపెట్టినట్లు పాలకవర్గం దృష్టిపెట్టింది. లక్ష్మిపాళెం దేవస్థానానికి పూర్వవైభవం తెచ్చేందుకు అధికారులు, పాలకవర్గం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇప్పటికే ప్రతి శనివారం అన్నప్రసాద కార్యక్రమాలు చేపట్టేందుకు దృష్టిపెట్టగా, ప్రతి శుక్రవారం అభిషేకం నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు. ఇకపై ఎవరైనా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించుకోవాలంటే ఏర్పాట్లు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆలయ అధికారులు తెలిపారు. నూతన పాలకవర్గం ఏర్పడ్డాక అభివృద్ధిపై దృష్టిపెట్టామని అన్నారు. లక్ష్మిపాళెంకు పూర్వవైభం తెచ్చేందుకు ప్రత్యేక నిధులు కూడా మంజూరు కావడంతో అభివృద్ధికి కూడా ఎలాంటి ఢోకా ఉండదని ఆలయంలో మార్పులు,చేర్పులు చేసి అభివృద్ధిపై దృష్టి పెడతామని నూతన చైర్మన్ అన్నారు.దీంతో ప్రసిద్దిగాంచిన వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ఉండే విధంగా తగిన ఏర్పాట్లు చేసేందుకు పాలకవర్గం సిద్దమవుతుందని వారు తెలిపారు.

## బదిలీలలో సచివాలయ సిబ్బంది

### కార్యాలయాల్లో కానరాని సిబ్బంది

దువ్వూరు, జూన్ 28, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందిని ఈనెల 30వ తేది లోగా బదిలీలు చేయాలని ఆదేశించడంతో మండల పరిధిలోని 15గ్రామ సచివాలయాల్లో పనిచేసే సిబ్బంది బదిలీల మూడ్‌లోకి వెళ్లిపోయారు. దీంతో గ్రామ సచివాలయాల్లో గత 2, 3 రోజుల నుండి సిబ్బంది కనబడటం లేదు. ప్రసుత్తం పనిచేస్తున్న గ్రామ సచివాలయ సిబ్బంది ఆ కార్యాలయంలో 5సంవత్సరాలు చేసి ఉంటే తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉంది. అలాగే ఉద్యోగి సొంత మండలం అయినచో అతను కూడ బదిలీ కావాల్సి ఉంది. దీంతో గ్రామ సచివాలయాల్లో పనిచేసే సిబ్బందిలో సుమారు 70శాతం మంది బదిలీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. మండలంలోని సచివాలయాల్లో ఎక్కువ మంది సొంత మండలం వారే ఉంటున్నారు. అందులో భాగంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు తదితరులు ఎక్కువగా సొంత మండలానికి చెందిన వారే ఉన్నారు. వీరందరికి సొంత మండలం, 5సంవత్సరాలు పూర్తి కావడంతో తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉంది. దీంతో గ్రామ సచివాలయాల్లో ప్రస్తుతం 126మంది సిబ్బంది ఉండగా అందులో 70మంది సిబ్బంది బదిలీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. బదిలీలు పూర్తి అయిన తర్వాత సచివాలయ సిబ్బందిని హేతుబద్ధీకరణ చేస్తామని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అందులో భాగంగా సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు బదిలీ కావాల్సి ఉంటుంది. దీంతో గ్రామ సచివాలయాల్లో ఎక్కువ మంది బదిలీలు అవుతారని బావిస్తున్నారు. ప్రస్తుతం బదిలీ అవుతున్న సచివాలయ సిబ్బంది వచ్చే 1,2వ తేదీల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసి అనంతరం బదిలీ అయిన ప్రాంతాలకు వెళ్లవలసి ఉంటుంది. ఏదిఏమైనా వైకాపా ప్రభుత్వంలో నెలకొల్పిన గ్రామ సచివాలయాలను అక్కడ జగన్ ప్రభుత్వం యొక్క పరిపాలన మార్క్ లేకుండా చేసేందుకు హేతుబద్ధీకరణ, బదిలీల కార్యక్రమాన్ని ప్రస్తుత ప్రభుత్వం చేపట్టింది.




## మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం

బద్వేలు, జూన్ 28, ప్రభాతవార్త

కడప జిల్లా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం వాకమల్ల రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి బద్వేల్ మండలం తహసిల్దారు ఉదయ భాస్కర్ రాజు, గోపవరం మండలం తహసిల్దారు త్రిభువన్ రెడ్డి లు హాజరయ్యారు.తొలుత కౌన్సిల్ సమావేశం అజెండాను చదివి వినిపించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ మున్సిపాలిటీ దిన దిన అభివృద్ధి చెందుతుందని ఎందుకనుగుణంగా జనాభా కూడా పెరిగిపోతున్నారని ఒక ప్రణాళిక ప్రకారం ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అభివృద్ధి పనులను చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. అలాగే నాపై కొందరు నేను ఏదో అవినీతికి పాల్పడినట్లు తప్పుడు కథనాలను సృష్టించి నాపై ఒత్తిడి ప్రయించే ప్రయత్నం చేశారని ఇప్పటికైనా వారు వాస్తవాలను మాత్రమే రాయాలన్నారు. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో 1200 కొత్త గృహాలు మంజూరయ్యాయని అయితే అర్హులైన వారు ఎంతో మంది ఉన్న అలాంటి వారికి డీకేటి పట్టాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వాటిపై దృష్టి సారించాలన్నారు. అనంతరం బద్వేలు తహసిల్దారు ఉదయ భాస్కర్ రాజు, గోపవరం మండలం తహసిల్దారు త్రిబువన్ రెడ్డిలు రెవిన్యూ పరంగా పలు అంశాలను మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించారు. అనంతరం బద్వేలు రూరల్ ఎస్సై సత్యనారాయణ బద్వేల్ లో విపరీతంగా ట్రాఫిక్ పెరిగిపోతుందని వాటిని నియంత్రించేందుకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం బద్వేల్ మున్సిపాలిటీలో సిసి కెమెరాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నగర పర్యవేక్షణ ఇంకాస్త సులువుగా ఉంటుందని వారు కౌన్సిల్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్లు ఆయా అవార్డుల్లో నెలకొన్న సమస్యలను కౌన్సిల్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.24 వ వార్డు కౌన్సిలర్ రాగి మానురవితేజ మాట్లాడుతూ వెంకటయ్య నగర్ లో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నిత్యం మురుగు కాలువల గుండ మురుగునీరు ప్రవహిస్తూ ఉందని ఎన్నిమార్లు కౌన్సిల్ సమావేశం దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకున్న పాపన్న పోలదని ఒక ఇంత ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా స్మశాన వాటిక ఆక్రమాలకు గురవుతుందని వాటిపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఆ వార్డులో నెలకొన్న మురుగునీరు, పారిశుద్ధం, విద్యుత్ తదితర అంశాలను ఆయా వార్డు కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఆ వార్డుల్లో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ చైర్మన్ లు పేర్కొన్నారు.



## హెల్మెట్ ధరించి ప్రాణాలు రక్షించుకోండి



ముద్దనూరు, జూన్ 28, ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వారి విలువైన ప్రాణాలను రక్షించుకోవాలని, వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సిఐ దస్తగిరి శనివారం స్థానిక పాద బస్టాండ్ కూడలిలో ప్రజలకు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీని పరిశీలించి తహసీల్దార్

దువ్వూరు, జూన్ 28, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వివిధ చౌకదుకాణాల్లో వృద్ధులు, వికలాంగులకు ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణీ చేస్తున్న రేషన్‌ను మండల తహసీల్దార్ సంజీవరెడ్డి శనివారం పరిశీలించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని చింతకుంట, ఇడమడక, చిన్నసింగన పల్లె తదితర గ్రామాల్లో వృద్ధులు, వికలాంగులకు రేషన్ పంపిణీని 2 నెల 30వ తేదిలోగా పూర్తి చేయాలని ఆదేశించడంతో తహసీల్దార్ పంపిణీని రేషన్ సరుకులు ఇంటి వద్దకు తీసుకువెళ్లి ఇవ్వాలని వాటిని 30తేది లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## వాహణదారులు ట్రాఫీక్‌పై అవగాహణ ఏర్పరచుకోవాలి

ఖాజీపేట, జూన్ 28, ప్రభాతవార్త:

వాహణదారులు ట్రాఫీక్‌పై అవగాహణ కలిగిఉండాలని, రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలని ప్రజలకు ఖాజీపేట సీఐ మోహన్ సూచించారు. శనివారం నాడు ఖాజీపేట బస్టాండ్‌లో సీఐ మోహన్ ప్రజలకి ట్రాఫీక్ నిబంధనలపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా సీఐ మోహన్ మాట్లాడుతూ వాహణాన్ని నడిపే ప్రతి ఒక్కరు ట్రాఫీక్ నిబంధణలు పాటించాలని, ప్రమాదాలు ఎటువైపు నుండి ఎలా వస్తాయో ఎవరూ ఊహించలేమని కనుక మనం వాహణం నడుపుతున్నప్పుడు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని మనకోసం ఇంటి వద్ద మన కుటుంబం ఎదురు చూస్తుంటుందనే విశయం గుర్తుంచుకోవాలని మనకేదైనా ప్రమాదం జరిగితే మన కుటుంబం వీధిపాలవుతుందన్న విశయాన్ని మనసులో ఉంచుకొని వాహణాన్ని నడపాలని వాహణదారులకు, ప్రజలకు సూచించారు. తదనంతరం ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో ప్రమాద సూచికలను మరియు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం నేరం అనే సూచిక బోర్డ్లను జాతీయ రహదారి 40రోడ్డు నందు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో సీఐ మోహన్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



